తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 11-05-2025 పేజీ :-20

## ఘనంగా

# విజయసేనారెడ్డి 34వ వర్ధంతి

తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పోటీ అభ్యర్థి కేతిరెడ్డి విజయసేనారెడ్డి 34వ వర్ధంతి వేడుకలు ఆయన సతీమణి కేతిరెడ్డి సుజనా రెడ్డి , కుమార్తెలు అడ్ల శ్రీదేవి, నల్ల శ్రీలక్ష్మి సూచనలతో పోలేపాక రామచంద్రు మరియు రావుల పెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం రావులపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజయసేనారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొరడా

**యాలాల్ మే 10 ప్రజా జ్యోతి :** యాలాల మండల పరిధిలో నెంబర్ ప్లేట్ పూర్తిగా లేని, అనుమానస్పద వాహనాలపై పోలీసులు కొరడా జులిపిస్తున్నారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి, ఎస్ హెచ్ ఓ గిరి ఆధ్వర్యంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను వాహనాలను గుర్తించి ఫైన్ వేశారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు కూడా నమోదు చేశారు. పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహనదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ... వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉంచుకోవాలని, లేనిచో వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేగాకుండా వారిపై సంబంధిత కోర్టులో అభియోగ పత్రంలో వేస్తామన్నారు. ప్రతి వాహనానికి వెనక ముందు భాగంలో నెంబర్ ప్లేట్ ఉండాలన్నారు. ఒక నెంబర్ ప్లేట్ బదులు మరో నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకున్నట్లయితే అలాంటి వాహనాలను సీజ్ చేయడమే కాకుండా వారిపై ఫోర్జరీ చీటింగ్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.



# పేరుకు 30 పడకల ఆసుపత్రి

## 20 మంది డాక్టర్లకు ఆరుగురు హాజరు
## బోర్డు లేని ఇది ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
## “ఎప్పుడు వస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారు ఎవరికీ తెలియని వైనం
## ఇది హయత్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీరు
## చోద్యం చూస్తున్న పై అధికారులు
## జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని మండల ఆఫీస్ ఆవరణంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్లు ప్రజలకు సరైన సేవలు అందించడం లేదని అకస్మాత్తుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హాస్పిటల్ కి వెళ్లడంతో మధ్యాహ్నం 12 గంటలకు సూపర్డెంట్ రూమ్ కి తాళం వేసి ఉండడంతో గమనించారు అనంతరం హాస్పిటల్ ప్రాంగణం అన్ని వార్డులు పర్యవేక్షించారుఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి చుట్టుపక్కల స్థానిక ప్రజలు,వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కొంత సిబ్బంది అందుబాటులో లేకపోవడం గమనించారు

# ముకుందాపూర్ గ్రామంలో ముమ్మరంగా వరిధాన్యం కొనుగోళ్లు

**యాలాల్ మే 10 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని ముకుందాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ముమ్మరంగా వరిధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా ఇప్పటివరకు 550 క్వింటాల పైన కేంద్రాల్లో ధాన్యం సేకరణ ముమ్మరంగా కొనసాగుతుంది వరి ధాన్యం కేంద్రాలను రైతులు స్వాధినియుగం చేసుకోవాలని గ్రామ సంఘం అధ్యక్షురాలు సువర్ణ కార్యదర్శి కవిత కోశాధికారి నిల బాయ్ తెలిపారు,





## ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**-దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకుడు అధ్యక్షుడు కాశపోగు జాన్**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 10:** ఆంధ్రప్రదేశ్ లో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పోలీసుల నిర్బంధ తనిఖీలు చేస్తోందని ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ అన్నారు. శనివారం దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ,వార్త రాయడం సమాజంలో జర్నలిస్టు ప్రాథమిక ధర్మం అన్నారు.కక్ష సాధింపు చర్యలో భాగంగా కేసులు పెట్టినట్లు భావిస్తున్నామని, రాజ్యాంగానికి ఏ వ్యవస్థ అతీతం కాదన్నారు. విలేకరి వార్త రాస్తే ఎడిటర్లపై కేసులు పెడుతున్నారని ప్రజాస్వామిక విలువలను గౌరవించడం లేదని దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. పోలీసులు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా సోదాలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛకి విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ జర్నలిస్టుకు అన్యాయం జరిగిన న్యాయం జరిగే వరకు ముందుండి పోరాడుతామని దళిత జర్నలిస్టు ఫోరం అని అన్నారు.ద

## మీసేవ జిల్లా ఉపాధ్యక్షుడిగా యం శంకర్

**నర్వ మే 10 ప్రజా జ్యోతి :** మీసేవ అసోసియేషన్ నూతన కమిటీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులుగా రెండవ సారి నర్వ మండల మీసేవ కేంద్రం నిర్వాహకులు మల్లన్ కోటి శంకర్ ను రాష్ట్ర కమిటీ నియమించింది.శనివారం నారాయపేట జిల్లా కేంద్రం లోని మాడ్రన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన నూతన జిల్లా కమిటీ ఎన్నిక సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మోహిద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన అనంతరం నిర్వాహకులకు మీసేవ అసోసియేషన్,మీసేవ ఫెడరేషన్ గురించి జిల్లాలోని ఆయా మండలాల మీసేవ నిర్వాహకులకు పలు సలహాలు,సూచనలు చేశారు.జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నూతన ఉపాధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ నిర్వాహకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.నర్వ మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైనా శంకర్ కు తోటి మీసేవ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధ్యత కుటుంబాన్ని పరమార్శించిన బిఆర్ఎస్ నాయకులు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) :** మే 10 మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం ఇసంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రన్న మనమరాలు నిహంతి ఇటీవలే ప్రమాదవశాత్తు సంపు గుంతలో పడి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కేబీఆర్ గౌడ్ అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్ట ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని వారన్నారు. బిఆర్ఎస్ పార్టీ పేదలపార్టీ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు కిష్టన్న షేక్ అబ్దుల్ జాంగిర్, జనరల్ సెక్రెటరీ కురవ రవి. గ్రామాధ్యక్షుడు బోయ రాఘవేందర్. వెంకటన్న. తదితరులు పాల్గొన్నారు.

## పేరుకు 30 పడకల ఆసుపత్రి



వారం రోజుల క్రితం నుండి డాక్టర్ల నిర్లక్ష్యంగా వచ్చి వెళుతున్నారని హాస్పిటల్ లో పనిచేసే ఔట్సోర్సింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు విధులు సరిగా నిర్వహించకుండా ప్రజలకు సరైన వైద్యం అందించడం లేదని తెలియడంతో ఈరోజు హాస్పిటల్ లో సరైన సౌకర్యాలు అందిస్తున్నారా లేదా అని విషయంపై అకస్మాత్తుగా హాస్పిటల్ లో పర్యటించడం తో హాస్పిటల్ సూపర్డెంట్ రూమ్ కి మధ్యాహ్నం 12 గంటల లోపే తాళం వేసి ఉండడం విడ్డూరంగా ఉందని అన్నారు. అదేవిధంగా హాస్పిటల్లో రోగులకు అన్ని సౌకర్యాలు సరిగ్గా అందుతున్నాయా లేదా అని రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకోవడం జరిగింది రోజు హాస్పిటల్ సూపర్డెంట్ ఉదయం వచ్చి తన వేలిముద్రను అటెండెన్స్ వేసుకొని వెళ్లిపోవడమే తన పనిగా నిర్వర్తిస్తున్నారని, తన సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్నారని, ప్రజలకు సరైన వైద్యం అందించకుండా లక్షల రూపాయలు రూపాయల జీతాలు తీసుకుంటూ సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆస్పత్రులకు సహాయం అందిస్తున్న కానీ ఇక్కడ మాత్రం రోగులకు సరైన వైద్యం అందించక పోవడంతో అధికారులపై,సూపర్డెంట్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ ఆస్పత్రిలో 30 పడకల సౌకర్యం ఉండడం ఎంతో అద్భుతంగా భావిస్తూ ఉండాల్సిన 20 మంది డాక్టర్లు లేకపోగా ప్రస్తుతం ఆరుగురు డాక్టర్లు ఉండడం విడ్డూరం అని అన్నారు హాస్పిటల్ ఉన్నతాధికారి సూపరింటెంట్ మరియు డాక్టర్లకు ఉన్న సమన్వయ లోపం కనబడుతుందని, వెంటనే తమ సమయపాలన మార్చుకోకపోతే,ప్రజలకు మెరుగైన వైద్యం అందించకుండా వీరు వ్యవహరిస్తున్న తీరు కనబడుతుందని వెంటనే సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని హెచ్చరిస్తూ ఇలాంటి చర్య మళ్ళీ కొనసాగిస్తే సహించబమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న డాక్టర్లు డాక్టర్ దుర్గ ఫిజిషియన్ డాక్టర్ పురుషోత్తం పీడియాటిషన్,నర్సింగ్ సిస్టర్ రిచల్,శానిటేషన్ సూపర్వైజర్ సందీప్ మరియు ఇతర డాక్టర్లు, ఫార్మసిస్టులు,సిబ్బంది మరయు బీజేపీ నాయకులు ప్రమోద్ రెడ్డి,మోహన్ రెడ్డి కదారి యాదగిరి యాదవ్,శ్యాంసుందర్ రెడ్డి,ఎల్లారెడ్డి,వెంకటరమణా గౌడ్, జయతేజ,సంపత్ గౌడ్,యాదగిరి గౌడ్, శేఖర్ మరయు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరులైన వీర జవాన్లకు జోహార్లు.

**కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన నాయకులు**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 10:** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో శనివారం నాడు అమరులైన వీర జవాన్లకు జోహార్లు అని కొవ్వొత్తులతో ర్యాలీ పాకిస్తాన్ తో యుద్ధంలో అమరులైన వీర జవాన్ల లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు మన దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ సూరజ్ యాదవ్ కమల్ కాంబోజ్ సచిన్ యాదవ్ దినేష్ శర్మ అమిత్ చౌదరి వీరి ఆత్మకు శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు మహ్మదాబాద్ మండలం గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి మాజీ కో ఆప్షన్ రహీం మాజీ ఎంపీటీసీలు అక్బర్ వేణు గౌడ్ నరసింహులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పవన్ కుమార్ సి కేశవులు సత్తయ్య చెన్నయ్య రాములు మహమ్మద్ బాబా పప్పు డీలర్ శివ యాదయ్య వెంకటయ్య, హన్మంతు, శ్రీనివాస్, జనార్దన్, షాఫి, బాబు, రవీందర్,గ్రామ పెద్దలు యువకులు పెద్ద పిల్లలు ఎత్తున పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీలో పాల్గొన్నారు


## అమరులైన వీర జవాన్లకు జోహార్లు.

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 10: మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో శనివారం నాడు అమరులైన వీర జవాన్లకు జోహార్లు అని కొవ్వొత్తులతో ర్యాలీ పాకిస్తాన్ తో యుద్ధంలో అమరులైన వీర జవాన్ల లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు మన దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ సూరజ్ యాదవ్ కమల్ కాంబోజ్ సచిన్ యాదవ్ దినేష్ శర్మ అమిత్ చౌదరి వీరి ఆత్మకు శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు మహ్మదాబాద్ మండలం గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి మాజీ కో ఆప్షన్ రహీం మాజీ ఎంపీటీసీలు అక్బర్ వేణు గౌడ్ నరసింహులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పవన్ కుమార్ సి కేశవులు సత్తయ్య చెన్నయ్య రాములు మహమ్మద్ బాబా పప్పు డీలర్ శివ యాదయ్య వెంకటయ్య, హన్మంతు, శ్రీనివాస్, జనార్దన్, షాఫి, బాబు, రవీందర్,గ్రామ పెద్దలు యువకులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీలో పాల్గొన్నారు




## ఆపరేషన్ సిందూర్ విజయవంతం: బిజెపి

అలంపూర్, మే,10(ప్రజా జ్యోతి) : ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ జనతాపార్టీ జోగులాంబ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు %వీ%.శరత్ బాబు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావరాల కోరారు.జవాన్ లకు బలం చేకూర్చాలని శ్రీ జోగులాంబ బాలబ్రేమహేశ్వర స్వామి వార్లకు ప్రతేక పూజ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి అలంపూర్ పట్టణ నాయకులు, మ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి రాజగోపాల్,పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దిలేటి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ రంగస్వామి, రాష్ట్ర ఓబీసీ మోర్చ ప్రోగ్రాం కన్వీనర్ జంగం నాగమల్లయ్య, ఉపాధ్యక్షులు ఏ.సతీష్, మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి ఎం.నరేష్, కార్యదర్శి పరశురాం, జగదీష్, బూత్ అధ్యక్షులు ప్రభాకర్, పవన్ లు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జగన్**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య**

**ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి**

**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** ఈ నెల 30న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యకాసం జిల్లా అధ్యక్షుడు అంజయ్య పిలుపునిచ్చారు. చింతపట్లలో శనివారం ఉపాధి హామీ కూలీల నిర్వహిస్తున్న పనుల్ని వారి సమస్యలను అంజయ్య అడిగి తెలుసుకున్నారు. కూలీలు చేస్తున్న పనులకు క్రమం తప్పకుండా బిల్లులు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరవులో కూలీలను ఆదుకుంటున్న ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసి కూలీలకు దూరం చేసే పనిలో కేంద్రం ఉందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన మార్పులతో క్రమంగా మళ్ళీ వలసలు పెరుగుతున్నాయని అన్నారు. ఏ గ్రామంలో చూసిన క్రమంగా కూలీల సంఖ్య 50 నుంచి 100 లోపు మాత్రమే పనులు నిర్వహిస్తున్నారని దీనికి తోడుగా సమ్మర్ అలవెన్సులు, ప్రయాణ చార్జీలు రద్దు చేసిందని అన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం రోజు కూలి 600 ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో పాటు ఈనెల 30న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాలో కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు సిహెచ్ సత్యం యాదగిరి కూలీలు ఉన్నారు.

## కార్మిక శక్తి అవార్డు గ్రహీత రాఘవేంద్ర రాజుకు సత్కారం

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ , మే 10 (ప్రజా జ్యోతి):** కార్మికుల హక్కులు, శ్రమ పట్ల గౌరవం చాటే మే డే నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన గౌరవ కార్మిక శక్తి అవార్డును సికింద్రాబాద్ జలమండలి కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న రాఘవేంద్రరాజు అందుకున్న సందర్భంగా టీజేఈయూ కార్యవర్గం శనివారం మారేడుపల్లిలోని జలమండలి కార్యాలయంలో తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన పలువురు ఆయన సేవలను కొనియాడుతూ, ఇలాంటి ప్రోత్సాహాలు తమలో మరింత స్ఫూర్తిని కలిగించిందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బి.దేవేందర్, అజయ్ నాథ్, టి.రాజు, శివ శంకర్, కె.స్వామి, బి.మహేష్, పరమేష్, దేవదాస్, ప్రవీణ్, రాజు, హరిశ్చంద్ర ప్రసాద్, వేణు గోపాల్, మన్మధరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ మురళి నాయక్

**అబ్దుల్లాపూర్ మెట్టు మే10 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలోని ప్రజలందరూ గుండెలపై చేయి వేసుకొని హాయిగా నిద్రపోతున్నారు అంటే భారతదేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వీర పోరాటం కొనసాగిస్తున్న వీర జవాన్ల గొప్పతనమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడుల్లో వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కు ఘనంగా నివాళులర్పిస్తూ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావినారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాక్ ఉగ్రవాదుల దాడుల్లో వీర మరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి దేశ ప్రజలు అండగా ఉంటారని, ఆయన మరణానికి కారకులైన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను కూకటి వేళ్ళతో అంతమొందించడమే ప్రభుత్వం ఆయనకిచ్చే గొప్ప గౌరవం అన్నారు. భారతదేశానికి పాకిస్తాన్ ఉగ్రవాదులకు మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకొని వీర జవాన్లకు భారత పౌరులకు రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం జై జవాన్ జై భారత్ మాతాకీ జై, జై హింద్ అంటూ భారత జవానులకు తమ సంఘీభావం తెలియజేస్తూ పెద్ద పెట్టున నినదించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకుడు మాధవరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, పొన్నాల యాదగిరి,వట్టి నవనీత,సైదులు ముదిరాజ్, వినోద్ నాయక్,ఆవుల యాదగిరి,వీరేష్,గణేష్ నాయక్, గోపి,పాండు, దేవమ్మ, వెంకట్, రాములు, సోమేష్ పాల్గొన్నారు.



## సెంట్రో మాల్ ఆర్కే కలెక్షన్స్ భవనం ఘోర అగ్నిప్రమాదం

**- ఫైర్ ఇంజన్ తిరగడానికి రాకుండా ఐదు ఆరు అంతస్తుల భవన నిర్మాణాలు నిర్మాణాలు**

**చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు**



**శేరిలింగంపల్లి, మే 10 :** సెంట్రో మాల్ ఆర్ కె కలెక్షన్స్ జరిగిన ఘోర ప్రమాదానికి జిహెచ్ఎంసి అధికారులు పూర్తి బాధ్యత వహించాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేస్తున్నాడు.సంబంధిత అధికారులకు మేము గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినాము అనుమతులేమో నివాస యోగ్యతరమైనవి తీసుకొని వ్యాపార సముదాలను ఏర్పాటు చేస్తున్నారు ఇట్టి వ్యాపార సముదాయానికి ఎలాంటి సేఫ్టీ రూల్స్ లేవు కనీసం భవనము చుట్టూ ఫైర్ ఇంజన్ తిరగడానికి స్థలం కూడా లేదు ఇక్కడి వ్యాపార సముదాయాలన్నీ ఇలాంటి సెట్ బాక్సులు లేకుండా నిర్మించబడినవే ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు జిహెచ్ఎంసి అధికారులు హడావుడి చేసి చోద్యం చూస్తున్నట్లు చూస్తారు. ఇవన్నీ ఏవి చూడకుండానే భారీ ఎత్తున అవినీతికి పాల్పడి జిహెచ్ఎంసి అధికారులు అనుమతులు జారీ చేస్తున్నారు.కావున సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయగలరని కోరుతూ భగవంతుడు చేసిన మేలు ఎందుకంటే ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదు భగవంతునికి కోటి దండాలు అదే వరుసలో ఉన్న వ్యాపార సముదాయాలను పరిశీలించి ఫైర్ సేఫ్టీ లేని భవనం చుట్టూ ఫైర్ ఇంజన్ తిరుగలేని వ్యాపార భవనాలను వెంటనే ఎలాంటి రూల్స్ లేకుండా అనుమతులు పొందిన వాటిని వెంటనే అనుమతులు క్యాన్సల్ చేసి ప్రజల ప్రాణాలను రక్షించగలరని కోరుచున్నాను గతంలో కూడా ఈ సెంట్రో బిల్డింగ్ కాలిపోవడం జరిగింది అప్పుడు కూడా మేము ఫిర్యాదు చేసినాము ఇట్టి భవనాన్ని పూర్తిగా డిమాలేషన్ చేసి మళ్లీ కొత్తగా నిర్మించాలని జిహెచ్ఎంసి అధికారులకు తెలియ పరచనము కానీ వారు ఎప్పటిలాగానే అవినీతికి పాల్పడి ఎలాంటి చర్యలు తీసుకోలేరు కానీ ఇప్పుడు ఇట్టి భవనాన్ని పూర్తిగా డిమాలిషన్ చేసి ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా చూడాలని కోరుచున్నాను

## విశ్వకర్మ జేఏసీ ఏర్పాటు సమావేశాన్ని జయప్రదం చేయండి!

**అబ్దుల్లాపూర్ మెట్టు మే10 (ప్రజా జ్యోతి):** నేడు బీసీ సాధికారత భవన్, కోఠి, హైదరాబాదు నందు విశ్వకర్మ జేఏసీ ఏర్పాటు సమావేశాన్ని నేడు కోఠి లోని బీసీ సాధికారత భవన్ లో నిర్వహిస్తున్నట్లు జేఏసీ ముఖ్య నేతలు రాయబండి పాండురంగా చారి, ఎస్.బి. ఎన్ చారి, తౌటిటి సదానంద చారి, రుద్రోజ పురుషోత్తం చారి, మారోజు సోమాచారి, పూసల శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మలకు అనేక సంఘాలు ఉన్నప్పటికీ వారికి దశ దిశ నిర్దేశం చేయడానికి ఒక జేఏసీ ఏర్పాటు అవసరమని, దానికి రూపకల్పన చేసేందుకు నేడు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సమావేశానికి విశ్వకర్మలందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జేఏసీ ని ఏర్పాటు చేయడంలో విశ్వకర్మలు రాష్ట్రంలో ప్రధాన పాత్రను పోషించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రానున్న సార్వత్రిక కార్పొరేటర్ ఎన్నికలలో విశ్వకర్మలకు అధిక ప్రాధాన్యం ఆయా పార్టీలు కల్పించాలని కోరారు. అత్యధికంగా విశ్వకర్మలను గెలిపించుకొనుటకు విశ్వకర్మ జేఏసీ పాటుపడుతుందని, విశ్వకర్మలలో ఉన్న యువ రక్తాన్ని ఈనాటి సమాజానికి పరిచయం చేయాలన్న ఉద్దేశంతోనే జేఏసీ గా ఏర్పడి తమకు కల్పించిన హక్కులను ప్రభుత్వం ద్వారా నెరవేర్చు కోవడానికి జేఏసీ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి విశ్వకర్మ కవులు, కళాకారులు, సాహిత్యవేత్తలు, మేధావులు, రాజకీయవేత్తలు, డాక్టర్లు లాయర్లు జర్నలిస్టులు పాల్గొంటున్నారని తెలిపారు.





## ప్రజలకు సేవా చేసేందుకు వ్యాపారం ప్రారంభించడం అభినందనీయం

**మొయినాబాద్ మే 09 (ప్రజా జ్యోతి ):** ప్రజలకు సేవా చేయాలనే మంచి ఆలోచనతో యువత వ్యాపారం ప్రారంభించడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో అదే గ్రామానికి చెందిన వడ్ల హరిశంకరాచారి శ్రీ వెంకటేశ్వర పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మసీ కేంద్రం, మెడికల్ షాపును శుక్రవారం కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించాడు. అనంతరం మాట్లాడుతూ చిన్న వయసులోనే వ్యాపారం ప్రారంభించడంతో వారిని అభినందించారు. వ్యాపారంలో లాభార్జనే ధ్యేయంగా కాకుండా నాణ్యమైన ఔషదాలను విక్రయించాలని సూచించారు. స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నర్సింహారెడ్డి, ముదిగొండ రవియాదవ్, నరోత్తంరెడ్డి, కొత్త మాణిక్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అరవింద్ రజక, దారెడ్డి కృష్ణారెడ్డి, అంజయ్య గౌడ్, అతిక్, తదితరులు ఉన్నారు.

## షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా కొకుంట్ల రాజేందర్ గౌడ్ నియామకం..

**మొయినాబాద్ మే 9 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన.. రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొకుంట్ల రాజేందర్ గౌడ్ గారిని షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ సందర్భంగా రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ ..గత 15 సంవత్సరాలుగా యువజన కాంగ్రెస్ లో పని చేసినందుకు గుర్తింపుగా ఒక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జిగా నియామకం అవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నీ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఈ అవకాశం కల్పించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులకు మరియు జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు...

## చేగూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం..!

**నందిగామ, మే 10 (ప్రజాజ్యోతి?:** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఆదివారం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో లిమ్స్ హాస్పిటల్ శంషాబాద్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత మంకాల శ్రీశైలం తెలిపారు. ఉచిత మెగా వైద్య



శిబిరానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు అని అన్నారు. వివిధ వ్యాధులకు సంబంధించిన మందులో ఉచితంగా పంపిణీ చేస్తారు కావున ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నేలకు ఒరిగిన భారీ వృక్షం తొలగింపు

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .మే .10 ( ప్రజా జ్యోతి ):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6 వ వార్డ్ లోని సిఖ్ విల్లెజ లోగల పెద్దమ్మ దేవాలయం ముందు వున్నా సుమారు 100సంవత్సరాల చరిత్ర గల భారీ వృక్షం శుక్రవారం అర్ధరాత్రి వచ్చిన గాలి వానకు విద్యుత్ తీగలపై ఒరిగింది దీంతో విద్యుత్ తీగ లు తెగిపోయినవి ఆ సమయంలో వైర్ల కింద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది, అయితే కాలనీలో పూర్తిగా విద్యుత్ సౌకర్యం లేక స్థానిక బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈ వృక్షం వలన స్థానిక బస్తీ వాసులకు ఎప్పటికైనా ప్రమాదం పొంచి ఉందని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపధ్యం లో శనివారం తెల్లవారు జాము నుండి స్థానిక బస్తి వాసులు కంటోన్మెంట్ బోర్డు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదు అని స్థానికులు తెలిపారు , అయితే కంటోన్మెంట్ బోర్డు లో నిధులు ఉన్నపటికీ ప్రజా సౌకర్యార్థం అత్యవసర సమయాలలో నిధులు వినియోగించకుండ ప్రజలు పడుతున్న యిబంధులు పటించుకోకుండా బోర్డు అధికారులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు , నేలకొరిగిన భారీ వృక్షాన్ని తొలగించాలని బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ కు తెలుపగా వెంటనే స్పందించిన అయన యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ అధికారులతో , ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సుమారు 10 వేల రూపాయల తన



స్వంత ఖర్చులతో బారి వృక్ష కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు కృషి చేశారు , తమ వార్డ్ లో ఎలాంటి సమస్యలు వున్నా బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ తన ఇంట్లో కష్టం వచ్చినట్లే భావించి తమ సమస్యలు పరిష్కరిస్తూ తమకు పాండు యాదవ్ అండగా ఉంటున్నాడని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సైనికులకు సీపీఎం నివాళి

**మృతి చెందిన సైనికుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**

**సంగారెడ్డి , మే 10 , ప్రజా జ్యోతిన్యూస్ ప్రతినిధి :-** దేశ రక్షణ కోసం పాక్, భారత్ సరిహద్దు ప్రాంతంలో జరిగిన యుద్ధంలో దేశానికి చెందిన సైనికులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ కుల మృతి పట్ల ఈరోజు సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేసి సభ్యులందరూ లేచి మౌనం పాటించి నివాళులర్పించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు హాజరైనారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో దేశ రక్షణ కోసం అమరులైన సైనికుల కుటుంబ సభ్యులకు సీపీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీర జవాన్లు ప్రదర్శించిన ధైర్య సాహసం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. దేశం కోసం ప్రాణాలొడ్డి పోరాడుతున్న సైనికుల సేవలు త్యాగాలు గొప్పవన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం




కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జిల్లాలో మంచినీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతుందని అన్నారు. మంచినీటి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. జహీరాబాద్, నారాయణఖేడ్ ఆందోల్ ప్రాంతాల్లో తీవ్ర నీటి ఎద్దడి ఉందన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలని కోరారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, సాయిలు, మాణిక్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, ప్రవీణ్, రేవంత్, నాగేశ్వర్ రావు, కృష్ణ పాల్గొన్నారు.

## పాకిస్తాన్ కు సంబంధించిన పేర్లతో వ్యాపారం చేస్తే సహించేది లేదు

**రాజేంద్రనగర్, మే 10 (ప్రజా జ్యోతి) :** పాకిస్తాన్ కు సంబంధించిన పేర్లతో వ్యాపారం చేస్తే సహించేది లేదని బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ కొప్పుల ప్రశాంత్ హెచ్చరించారు. బీజేవైఎం రాష్ట్ర కమిటీ రాష్ట్రంలో కరాచీ బేకరీల పేరు తొలగించాలని ఇచ్చిన పిలుపుమేరకు శనివారం శంషాబాద్ బీజేవైఎం అధ్యక్షుడు వంశీ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్ లోని ఏర్పాటు ప్రధాన రహదారిలో ఉన్న కరాచీ బేకరీ ముందు బిజెపి నాయకులు ఆందోళన, బేకరీ ముందు మెట్లపై పాకిస్తాన్ సంబంధించిన ఫ్లెక్సీలను అంటించిన బిజెపి నాయకులు వాటిని బేకరీ సిబ్బంది తొలగించడంతో బేకరీ సిబ్బందితో బిజెపి నాయకుల వాగ్వివాదం, కరాచీ బేకరీ బోర్డుపై రాళ్లదాడి, ఉధృతత. ఘటన స్థలానికి చేరుకున్న ఎయిర్పోర్ట్ పోలీసులు ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండియా పాకిస్తాన్ మధ్య జరుగుతున్న వారిలో మరణించిన వీర జవాన్లకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. పాకిస్తాన్ దేశానికి ఎన్నిసార్లు చెప్పిన కుక్కతోక వంకరలా వారు తీరు మారడం లేదన్నారు. భారతదేశంలోని పౌరుల లక్ష్యంగా దాడులు చేస్తున్నారని దానిని భారత సైనికుడు తిప్పుకొట్టడం ఎంతో హర్షనీయమన్నారు.




పాకిస్తాన్ కు సంబంధించిన ఆదవాళ్లు పేర్లతో వ్యాపారం చేస్తే సహించేది లేదని, ఇప్పటికైనా కరాచీ బేకరీ పేరు మార్చి ఇష్టమున్న పేరు పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలన్నారు.కరాచీ పేరు మార్చుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొండ ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, బిజెపి నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, డిఎల్ స్వామి, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# భారత దేశ సైనికులకు శక్తి నివ్వాలని ప్రత్యేక పూజలు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి: బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి భారతదేశ సైనికులకు శక్తినివ్వాలని మరియు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో విజయం సాధించాలని వారికి ఎలాంటి అడ్డంకులు రావద్దని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పద్మారెడ్డి, దామోదర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,ప్రదీప్ రెడ్డి, శంకరయ్య గౌడ్, శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బిక్షపతి సేటు, కసిరెడ్డి, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మూర్తి, నరసింహారెడ్డి, నందకిషోర్, మహిపాల్ రెడ్డి, భద్రారెడ్డి, సురేష్ కుమార్, మహిళా సభ్యులు దేవిక, మాధవి, విజయ వైజయంతి మరియు తదితరులు ఉన్నారు.

## తలసేమియా నిర్మూలనకు సహకారం అందించాలి

**గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు టీఎస్‌సీఎస్ బృందం వినతి**

హైదరాబాద్, మే 10 (ప్రజా జ్యోతి) : తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ(టీఎస్‌సీఎస్) బృందం తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి, తెలంగాణలో తలసేమియా నిర్మూలనకు సహకారం అందించాలని కోరింది. ఈ మేరకు శనివారం టీఎస్‌సీఎస్ కేంద్రంలో రోగులు, వారి కుటుంబాలు, వైద్య నిపుణులు, ఇతర సభ్యులు తలసేమియా దినోత్సవంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా వైద్యులు తలసేమియా వ్యాధి గురించి అవగాహన కల్పించడంతోపాటు, చికిత్స విధానాలు, నివారణ తదితర అంశాలపై బాధిత కుటుంబ సభ్యులతో చర్చించారు. తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్-2025 టుగెదర్ ఫర్ తలసేమియా యునైటింగ్ కమ్యూనిటీస్, ప్రయారిటైజింగ్ పేషెంట్స్ అనే థీమ్‌కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎస్‌సీఎస్ అధ్యక్షుడు డా.చంద్రకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ 'చికిత్స కంటే నివారణే మేలు' అనే నినాదంతో 2035 నాటికి తలసేమియా జననాలను పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో టీఎస్‌సీఎస్ పనిచేస్తోందని తెలిపారు. ప్రముఖ గాయని, ఇండియన్ ఐడల్ పోటీదారు రాగిణి షిండే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ చర్చల్లో రత్నావల్లి కొత్తపల్లి, డా.గీతా కొలార్, డా.సుమన్ జైన్, డా.అజ్రా ఫాతిమా, గాయకురాలు రాగిని షిండే, సోనాల్ శివానీ పాల్గొన్నారు.



# మే 20న జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయండి

రాజేంద్రనగర్, మే 10 (ప్రజా జ్యోతి) :: 20న జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయండి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కాటేదాన్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ జాజాల రుద్ర కుమార్ అధ్యక్షతన శనివారం సిఐటియు ముఖ్య నాయకుల వర్క్ షాప్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని అన్నారు. ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందని అన్నారు. వలస కార్మికుల శ్రమను కంపెనీ యాజమాన్యాలు దోచుకుంటున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు బ్యాంకు ఫెడరేషన్లు అందరూ ఏకమై దేశవ్యాప్త సమ్మెను చేస్తున్నారని అన్నారు. ఈ దేశంలో సంపాదన సృష్టించేది కార్మికులే అని కానీ కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికులకు నష్టం




చేస్తున్నారని అన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్,జిల్లా సహాయ కార్యదర్శులు దేవేందర్, వీరయ్య ,సునీత, స్వప్న జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్య, నరసింహా, నరసింహా, బుగ్గ రాములు, ప్రవీణ్, పెంటయ్య, ఎల్లయ్య, రాములు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బాలికల, విద్యార్థినిల, మహిళల సంగారెడ్డి జిల్లా పోలీసు షీ-టీమ్స్ రక్షణ..

- మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా జిల్లా షీ-టీమ్స్ 8712656772కు సమాచారం ఇవ్వండి.
- మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ఫిర్యాదు చేయండి, వేధింపుల నుండి బయటపడండి.
- జిల్లా షీ-టీం బృందాలతో సమీక్షా : లిజిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి , మే 10, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : జిల్లాలో బాలికల, విద్యార్థినిల, మహిళల సంగారెడ్డి జిల్లా పోలీసు షీ-టీమ్స్ రక్షణ అని , మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా జిల్లా షీ-టీమ్స్ 8712656772కు సమాచారం ఇవ్వండని జిల్లా ఎస్పీ పంకజ్ అన్నారు . శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో షీ టీం బృందాలతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ... సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సబ్-డివిజన్ల వారీగా షీ టీమ్స్ బృందాలు ఉన్నాయని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్కూల్స్, కళాశాలు మరియు బస్ స్టాండ్ వంటి తదితర రద్దీ ప్రాంతాలలో గస్తీ కాస్తూ.. ఆకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుంది అన్నారు. షీ-టీమ్ కంప్లైంట్స్ %అ=% కోడ్ స్కానర్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ %అ=% కోడ్ ను వినియోగించి, ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండైన ఫిర్యాదు చేసేందుకు అనుకూలంగా ఉంటుంది అన్నారు. ఈ షీ-టీమ్ కంప్లైంట్ %అ=% కోడ్ స్కానర్ పోస్టర్లను జిల్లాలోని బస్సులలో, బస్ స్టాండ్ లలో, సినిమా హాల్లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లైతే ఈ %అ=% కోడ్ ను స్కాన్ చేయడం లేదా %హ్ట్ఱం://నత్.ంజాశీ-శ్రీఅఎవ.గ్రశీజ.అఅ% లింక్ లో గాని ఫిర్యాది పేరు, లొకేషన్



తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే షీ-టీమ్ విభాగానికి చేరుతుంది. తద్వారా త్వరిత గతిన స్పందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మహిళలు ఎలాంటి వేధింపులకు గురైన జిల్లా షీ-టీం నెంబర్ 8712656772 కు కాల్ చేసి గాని, వాట్స్ ఆప్ ద్వారా గాని, %అ=% కోడ్ స్కాన్ చేసి గాని ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.

## ఎంజీ విండ్సర్ ప్రోను ఆవిష్కరించిన పీపీఎస్ మోటార్స్

హైదరాబాద్, మే 10 (ప్రజా జ్యోతి) : జేఎస్‌డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా సంస్థ తన ఎంజీ విండ్సర్ ప్రో కారును నగరంలోని పీపీఎస్ మోటార్స్ ఎంజీ షోరూంలో పీపీఎస్ ఎండీ రాజీవ్ సంఘ్వీ శనివారం జేఎస్‌డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా మేనేజింగ్ భాగస్వామి అనురాగ్ మెహరోత్రాతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. సరికొత్తగా బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్-బాస్ పద్ధతిని వినియోగదారులకు అందించేందుకు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, కోటక్ మహీంద్ర ఫైమ్ సంస్థలతో జేఎస్‌డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా ఒప్పందం చేసుకుందన్నారు. తెలంగాణలో 225 బుకింగ్స్ పొందినట్లు తెలిపారు.





## తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానము హుండీ లెక్కింపు పూర్తి

**సికింద్రాబాద్ /కంటోంమ్మెంట్ .మే 9 (ప్రజా జ్యోతి ):** సికింద్రాబాద్ లోని శ్రీ తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానము హుండీ లెక్కింపు శుక్రవారము పూర్తిఅయినది ఉదయం దేవ స్థానము కార్యనిర్వహణాధికారి ఏ.సరేందర్ , దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అండాలు , బోయినపల్లి పోలీస్ ల పర్యవేక్షణలో దేవస్థానం హుండీలు లెక్కింపు చేశారు ఈ సందర్భంగా హుండీ లో నోట్ల రూపం లో 28,22,988,00 రూపాయలు, నాణెములు రూపంలో 1,84,600.00లు మొత్తం 30,07,588,00 రూపాయలు వచ్చినవి అని అంతేకాకుండా విదేశి కరెన్సీ రూపంలో 5 కెనడా డాలర్స్ 130 యూరప్ డాలర్లు రూపమా లో విరాళాలు వచ్చినట్లు ఆలయ నరేందర్ తెలిపారు , ఈ కార్యక్రమం లో దేవస్థాన అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు, దాతలు పాల్గున్నారు .

## మూడు కేసుల్లో 3.315 కేజీల గంజాయి పట్టివేత..

**-మూడు బైకుల స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్**

**సంగారెడ్డి , మె 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** -సంగారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదు చేసి, 3.315 కేజీల గంజాయి ముగ్గురు వ్యక్తులను మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు. 1.500 కేజీల గంజాయి కేసులో ఎస్సార్ నగర్ కు చెందినటువంటి సందీప్ ను అరెస్ట్ చేసి అతడి వద్దన ఉన్నటువంటి స్కూటీని సెల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. బీరం కొండకు చెందినటువంటి సాయికుమార్ శ్రీకాంత్ ల వద్ద 1.200 కేజీల గంజాయిని పట్టుకొని వారి వద్ద ఉన్నటువంటి బైకును రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో 615 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు అతడి వద్ద ఉన్నటువంటి బైకును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ మూడు కేసుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి సంగారెడ్డి పోలీసులకు గంజాయితోపాటు అప్పగించారు. గంజాయి పట్టుకున్నటువంటి దాడుల్లో వీణారెడ్డి బి గాంధీ సిఐ లో అనిల్ యాదయ్య ఎస్ఐలు ప్రహ్లాద్ కరీం యాదయ్య గోపాల్ రామారావు ఉమా మల్కయ్య కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. మూడు చోట్ల గంజాయిని పట్టుకున్నటువంటి సంగారెడ్డి ఎక్సైజ్ శాఖ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ హరి కిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు.



# ప్రపంచ దేశాలు పాకిస్థాన్ ను వ్యతిరేకించి భారతదేశానికి మద్దతుగా ఉండాలి

**- సిఐటీయూ రాష్ట్ర సహ కార్యదర్శి కూరపాటి రమేష్**

**సిఐటియు ఆధ్వర్యంలో కాటేదాన్ లో వీర జవాన్లకు నివాళులు, భారీ ర్యాలీ**





**రాజేంద్రనగర్, మే 10 (ప్రజా జ్యోతి) :** పపంచ దేశాలు పాకిస్థాన్ ను వ్యతిరేకించి భారతదేశానికి మద్దతుగా ఉండాలని సిఐటీయూ రాష్ట్ర సహా కార్యదర్శి కూరపాటి రమేష్ పేర్కొన్నారు. సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కాటేదాన్ సిఐటియు కార్యాలయం నుండి స్వప్న థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తా దగ్గర ఇండియా- పాకిస్తాన్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లు మురళి నాయక్, సచిన్ యాదవులకు ఘనంగా నివాళులు అర్పించిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు భూపాల్, సహ కార్యదర్శి కూరపాటి రమేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల త్యాగం చాలా గొప్పదని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారతదేశం పైకి ఉసిగొల్పుతోందని ఆ ఉగ్రవాదాన్ని భారత సైనికులు దృఢ సంకల్పంతో గట్టిగా ఎదుర్కొంటున్నారని ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో వీర జవాన్లు అమరులయ్యారని అన్నారు. పాకిస్తాన్ దుశ్చర్యలను వ్యతిరేకించాలని ప్రపంచ దేశాలు పాకిస్థాన్ను వ్యతిరేకించి భారతదేశానికి మద్దతుగా ఉండాలని ఉగ్రవాదంపై పోరాటం చేస్తున్న భారతదేశానికి మద్దతుగా నిలిచి పాకిస్తాన్ దుశ్చర్యలను వ్యతిరేకించాలని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సైనికుల త్యాగం చాలా గొప్పదని అన్నారు. పాకిస్తాన్ దేశంలో ఉగ్రవాద స్థావరాలను గుర్తించి ఉగ్రవాదాన్ని మట్టి పెట్టకుండా దుర్మార్గంగా భారతదేశంపై విరుచుకుపడడం దుర్మార్గం, రెండు దేశాలు శాంతి చర్చలతో చర్చలు జరుపుకొని సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, రుద్ర కుమార్, జగదీష్, దేవేందర్, వీరయ్య, స్వప్న, సునీత, ఎల్లేష్, నరసింహ,ఎల్లయ్య, పెంటయ్య, రాములు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికుడి కోసం మనమిచ్చే ఒక రక్తం బొట్టు.... దేశానికి మన భక్తిని చాటే ఓ చిహ్నం లాంటిది

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా పెద్ద సంఖ్యలో రక్తదానం చేసిన అభిమానులు**

**షాద్ నగర్ పట్టణం రెడ్ రోజ్ ఫంక్షనల్ లో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరానికి అపూర్వ స్పందన**

**దేశ సైనికుల కోసం స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసిన యువకులు, నాయకులు**

**రక్తదాతలను మనస్ఫూర్తిగా అభినందించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

**రక్తదాన శిబిర ఆవరణలో శత్రుదేశం కాల్పుల్లో వీరమరణం పొందిన అమర సైనికులకు నివాళులు అర్పించిన నేతలు**



**నందిగామ, మే 10(ప్రజాజ్యోతి):** మన దేశం కోసం, మనకోసం ప్రాణాలను అడ్డుపెట్టి శత్రుదేశంతో పోరాడుతున్న భారత సైనికులకు మనమందరం అండగా నిలిచే సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. 146 మంది స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం జరిగింది. శత్రు దేశమైన పాకిస్తాన్ ప్రభుత్వం కుట్ర పూరితతో, ఐక్యరాజ్యసమితి సైతం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, దేశ సరిహద్దు ప్రాంతాలలో కాల్పులకు పాల్పడుతూ అమాయక ప్రజల ప్రాణాలతో పాటు భారత సైనికుల ప్రాణాలను తీసుకోవడం అత్యంత బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మన సాయుధ దళాల పోరాటపటిమ తీరుతో దేశ ప్రజలు గర్విస్తున్నారని, ఇదే సమయంలో మనమందరం దేశానికి, దేశ సైనికులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. యుద్ధంలో పోరాడుతూ ఎంతోమంది సైనికులు తీవ్ర గాయాలపాలై, రక్తలేమితో ఇబ్బందులకు గురవుతారని, సైనికులకు అండగా నిలిచేందుకు అన్ని వర్గాల ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నా జన్మదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో, స్వచ్ఛందంగా వివిధ గ్రామాల యువకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం చాలా సంతోషకరమని అభిప్రాయపడ్డారు. దాతలు ఇచ్చే రక్తం దేశ సైనికుల కోసం వినియోగించేలా రక్తదాన శిబిర నిర్వాహకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఊహించిన దాని కంటే పెద్ద మొత్తంలో తమ రక్తాన్ని దానం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు ముందుకు రావడం అభినందనీయమని, దాతల పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లిలో అక్రమ వలసదారులపై బీజేపీ నేతల వినతిపత్రం

**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివసిస్తూ, నకిలీ పత్రాలతో మోసాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై బీజేపీ నేతలు పోలీసులకు వినతిపత్రం అందించారు. జాతీయ భద్రతకు ఈ పరిస్థితి ముప్పుగా మారుతున్నదని వారు అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు నాయకత్వంలో బీజేపీ ప్రతినిధుల బృందం కూకట్‌పల్లి సీఐను కలిసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని. దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ గళం వినిపించాల్సిన సమయం ఇదేనని "ఉగ్రవాదం మానవతకు విరుద్ధమైన నేరం. దేశ భద్రత, ప్రజల శాంతి, అభివృద్ధికి ఇది పెద్ద అడ్డంకి. మనం ఐక్యంగా నిలబడి ఉగ్రవాదాన్ని శాసించి, సమాజాన్ని శాంతియుతంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని, నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సమాజ సేవలో ముందున్న ఫెనామ్ సంస్థ

**హైదరాబాద్, మే 10 (ప్రజా జ్యోతి) :** సమాజ సేవలో భాగంగా గ్లోబల్ ఏఐ దిగ్గజం ఫెనామ్ ఇండియా కీలక ముందడుగు వేసింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద సంస్థకు చెందిన ఫెనామ్ కేర్స్, బాయిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, విశాఖపట్నం నగరాల్లో రక్తదాన, ఆహారదాన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించినట్లు ఫెనామ్ ఇండియా హెచ్ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ తో భాగస్వామ్యంలో ఫెనామ్ కు చెందిన 150 మందికి పైగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్త అవసరాన్ని తీర్చడంలో ఇది ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. రాబిన్ హుడ్ ఆర్మీ సహకారంతో హైదరాబాద్‌లోని ఏడు నిరుపేద ప్రాంతాలతో పాటు బసవతారకం ఆసుపత్రిలో ఆకలితో బాధపడుతున్న వారికి 2 వేల మందికి పైగా ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. విశాఖపట్నంలోనూ ఇదే తరహా సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మొయినాబాద్: మే 10( ప్రజా జ్యోతి ):** 20 ఏళ్ల క్రితం ఒకే పాఠశాల చదివిన పూర్వ విద్యార్థులు శనివారం ఒకచోట చేరారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. హయత్ నగర్ లోని వర్ధ అండ్ డీడ్ హైస్కూల్లో 2005 – 06 లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు శనివారం మొయినాబాద్ మున్సిపల్ యెన్కేపల్లి పరిధిలోని డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా ఘనంగా నిర్వహించారు. బాల్య స్నేహితులను కలిసిన వారి ఆనందం ఎల్లలు దాటింది. బాల్యంలో పాఠశాల లో చేసిన చిలిపి పనులను నెమరు వేసుకున్నారు. పాఠశాల లోని ఉపాధ్యాయులను గుర్తుచేసుకొని ఒకరినొకరు మనసు విప్పి మాట్లాడుకుంటూ సుఖదుఃఖాలను కష్టసుఖాలను పంచుకున్నారు. ప్రతి ఒక్కరూ వివిధ రకాల వ్యాపారాలు, ఉద్యోగ రంగాల్లో స్థిరపడి స్నేహితులను కలుసుకోవడానికి సమయం లేకుండా 20



సంవత్సరాలు గడిచిపోయాయి అన్నారు. బాల్యంలో ఉన్న స్నేహ బంధాలు మనిషి జీవించిన కాలం ఆ తీపి గుర్తులు ఉండిపోతాయని వీలైనప్పుడల్లా అందరూ మరొక్కసారి కలుసుకొని ఎప్పటికప్పుడు ఒకరినొకరు పలకరించుకోవాలని మాట తీసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది జయరత్నం పురుషోత్తం రెడ్డి, చందు, సునీల్, శోభ, వరమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

# సైనికులకు మద్దతు గ వేడుకలకు దూరం

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ , మే 10 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం మన భారతదేశ సరిహద్దుల్లో టెర్రరిజం అంతం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ద్వారా జరిగిన సైనిక చర్యకు మనం పూర్తిస్థాయిలో మన సైనికులకు బాసటగా నిలవవలసిన అవసరం ఉందని తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గజ్జెల నగేష్ అన్నారు . అందుకే తన పుట్టిన రోజు వేడుకలకు పార్టీ నాయకులూ కార్యకర్తలు దూరంగా ఉండాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు ఈ సందర్భాంగా అయన మాట్లాడుతూ .. భారత సైనికులు తమ లక్ష్య సాధనకు వారికీ మనమంతా ఈదేశం పౌరులుగా అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నాడు ఎటువంటి విపత్కర పరిస్థితులలో నైనా ప్రజలు సైనికులకు అండగా ఉండేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడిలో అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం అని వారికీ అధేవిధానగా గత రెండురోజులుగా పాకిస్థాన్ జరిపిన దాడులలో వీరమరణం పొందిన సైనికుల సేవలు సురస్మరణీయం అని అన్నారు .



దేశప్రజల రక్షణ కోసం సైనికులు అహోరాత్రులు తమ కుటుంబాలను వీడి పనిచేస్తున్నారని అలాంటివారికి మన ము అండగా నిల్వల్సిన అవసరం ఉందన్నారు అందుకే ఎలాంటి వేడుకలనైనా నిరాడంబరంగా జరుపుకుంటూ వారికి సంగీభావం తెలుపాలని అన్నారు కార్యక్రమం లో %దీ=హా% నాయకులు కార్యకర్తలు , బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్

# పోరాట యోధుడు వీర జవాన్ మురళికి సెల్యూట్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి: :** పాకిస్తాన్‌తో జరుగుతున్న సరిహద్దు ఘర్షణలో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన భారత సైనికుడు మురళి నాయక్,సచిన్ యాదవ్ గౌరవంగా, ఈరోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియదర్శిని పార్క్ నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు పాల్గొని తమ సానుభూతిని, వ్యక్తపరిచారు శాసనసభ్యులు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, "యుద్ధభూమిలో ప్రాణత్యాగం చేసిన మురళి నాయక్ గారికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి మా పూర్తి మద్దతు తెలియజేశారు పాకిస్తాన్ చేస్తున్న కుటిల యుద్ధనీతి విఫలమవుతున్నది. మన త్రివిధ దళాలు దేశ భద్రతను కాపాడడంలో అపారమైన ధైర్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు గత 50 సంవత్సరాల్లో పాకిస్తాన్ మద్దతుతో పనిచేసిన ఉగ్రవాదులు వేలాది అమాయకుల ప్రాణాలను బలిగొన్నారు. కానీ ప్రస్తుతం దేశ నాయకత్వం మన సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన నేపథ్యంలో, మన దళాలు మరింత బలంగా స్పందిస్తున్నాయి.ఒదేశ భద్రత విషయంలో అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు ఒకే మాట మీద ఉండటం గర్వకారణం. మనం అందరం త్రివిధ దళాలకు పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి. టర్కీ లాంటి కొన్ని దేశాలు భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా, మన దేశం వారి కుటిల నైతికతకు గట్టి బుద్ధి చెప్తుందని ఆశిస్తున్నాము. ప్రతి పౌరుడికీ సరిహద్దుల్లో యుద్ధం చేసే అవకాశం ఉండకపోవచ్చు, కానీ మన సైనికులకు అండగా నిలిచే అవకాశం ఉంటుంది. దేశ రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉన్న 20 కోట్ల మంది టాక్స్ పేయర్స్ తమ వంతుగా విరాళాలు అందించాలి. నేను మరియు నా కుటుంబం మా బాధ్యతగా రూ. 3 లక్షల విరాళాన్ని ఇండియన్ ఆర్మీకి అందిస్తున్నాం. ఈ చెక్కును మూడు రోజుల్లో పంపిస్తాను అని అన్నారు.ఇదే విధంగా దేశంలోని




ఉన్న టాక్స్ ప్లేయర్స్ అంత అనుకుంటే మన అతిపెద్ద భారతదేశానికి ఒక కష్టం వస్తే దేశం గురించి ఒక తాటిమీద ఏ విధంగా నిలబడుతారో అని ప్రపంచ దేశాలకు మనం రుజువు చేయాలి.ఇట్టి కార్యక్రమంలో లింగోజిగూడా డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వర ప్రసాద్ రెడ్డి,మాజీ అధ్యక్షులు తిలక్ రావు మరియు పలువురు భారస పార్టీ సీనియర్ నాయకులు,మహిళలు,సీనియర్ సిటీజన్స్,యువత తదితరులు పాల్గొన్నారు.



## మెడికవర్ హాస్పిటల్ పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిరవహించడం అభినందనీయం

**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పేద ప్రజలకు పార్టీ తరపున ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ 114 డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కెపిహెచ్బి కాలనీ ఏడో పేస్ లోని బాస్కెట్ బాల్ గ్రౌండ్ లో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆయన స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ వైద్య శిబిర నిర్వాహకులు రంగ, నితీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, పొడుగు అప్పారావు, అరవింద్ రెడ్డి, రంగస్వామిలను అభినందించారు. భవిష్యత్తులోనూ పార్టీ నాయకులు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, మేకల మైఖేల్, అంజిబాబు, రమణ దితరులు పాల్గొన్నారు.

## టాడ్ ఏరోస్పేస్ పాస్టనర్ కంపెనీ పై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలి

**ౢ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

నవ తెలంగాణ - బాలానగర్ కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ ఏరియాలోని టాడ్ ఏరోస్పేస్ పాస్టనర్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని మోకాళ్ళ మీద నిలబడి కార్మికులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత 25రోజులుగా కార్మికులు పరిశ్రమ గెట్ ముందు కూర్చుని నిరసన లు చేస్తుంటే ఏమి పట్టనట్లు ఉండటం సరైనది కాదని అన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యం మాకు మా హక్కులు కావాలని యూనియన్ పెడితే కార్మికులను పనుల నుండి తీసేసే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహించారు. ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని బేషజలకు వెళ్లకుండా కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. లేని పక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కుమార్, రహీమ్, గణేష్, బాబారావు, వినేష్, సత్యనారాయణ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ సోదాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

**కూకట్ పల్లి, మే 10 (ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఎలాంటి నోటీసులు లేకుండా "సాక్షి" దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు చేయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంఘం నాయకులు ఖండించారు. కెపిహెచ్బి కాలనీలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్ట్ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ సోధాలు చేయడమే అని అన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రభుత్వాలే బాధ్యతగా ఉండాలని, కక్షపూరితంగా దాడి చేయడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తీరుకు ప్రజలను, జర్నలిస్ట్ లను చైతన్యపరిచి మరో ఉద్యమం చేసి జర్నలిస్టుల సంఘాల హక్కులను కాపాడుకుంటామని ఐ జేయు నాయకుడు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్ అన్నారు.

### ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా..?

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా అని సాక్షి దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జీ పరమేశ్ అన్నారు. ఇసుక, లిక్కర్, మైనింగ్, స్కాం లు, రైతులకు మద్దతు ధర కల్పించకపోవడం ఇలా ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఎండగడుతున్న సాక్షి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం, భయపెట్టడం సాక్షి గొంతు నొక్కే ప్రయత్నం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు



అందరికీ ఉందని దానిని నొక్కిపెట్టకూడదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జర్నలిస్టుల ఇంటిపై పోలీసులు వెళ్లడం ఖండిస్తున్నామని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, లేదంటే విద్యార్థి సంఘాలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్ కె. దయ సాగర్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాణిక్ రెడ్డి, రాహుల్, నాగరాజు, ప్రవీణ్, జై కుమార్ , సాగర్ రెడ్డి, రాము, నవీన్, రమేష్, రాకేష్, కుల్ల రాజు, నరసింహ రావు, వెంకటేష్, రామారావు, హరి కృష్ణ, మారుతి సాగర్, పలు పార్టీ ల నాయకులు ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, శివా రెడ్డి, జొన్నల శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు దిలీఫ్, అశోక్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

**బాలానగర్, మే 10 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కూకట్ పల్లి సిపిఐ కార్యదర్శి జి. కృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం బాలానగర్ మండలం సిపిఐ మహాసభ మండల కార్యదర్శి, భవన నిర్మాణ ఏఐటియుసి కార్మిక సంఘం మండల కార్యదర్శి కె మనోహార్, అధ్యక్షులు ఎం దావీద్ జి రాములు, ఉమాదేవి తదితరులు సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలని కోరారు. వందేళ్ౢగా సిపిఐ ప్రజల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. ఇంతటి ఘన చరిత్ర మరే పార్టీకి లేదన్నారు. 11ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతుం దన్నారు. సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు జీతం



పెంచమని అడిగే హక్కు లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. దేశంలో కార్పొరేట్ యాజమాన్యాలకు తొత్తుగా మారి, కార్మిక హక్కులు హరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు మండల స్థాయిలో పోరాటాలు చేసేందుకు ప్రజలను సిద్ధంచేయాలని పార్టీ నాయకులు, కార్య కర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కోసం కోలన్ హనుమంత్ రెడ్డి ని కలిసిన డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు

**కుత్బుల్లాపూర్ మే 10(ప్రజా జ్యోతి):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కార్యాలయంలో గండిమైసమ్మ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న డబల్ బెడ్ రూమ్స్ వాసులు మౌలిక సదుపాయాల కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించగా...సానుకూలంగా స్పందించి వారి ఇబ్బందుల పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగింది... ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్స్ వాసులు హనుమంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఏమ్మెల్యే మాధవరం క్రిష్ణ రావు

**కుత్బుల్లాపూర్ మే 10(ప్రజా జ్యోతి):** ఇటీవల తన కాలుకు గాయమై చికిత్స పొందుతూన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు . ఈ సందర్భంగా వారి రోజువారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు.





## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**చేవెళ్ల మే 10(ప్రజా జ్యోతి):** బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నూతన మండల కమిటీ నియామకం కొరకు కెవిఆర్ గ్రౌండ్ లో బిజెపి మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల ఇన్చార్జి అందే బాబయ్య, కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ పాల్గొన్నారు. సమావేశానికి ముందు భారత్ -పాకిస్తాన్ కు జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన మురళీ నాయక్ (23)కు చేవెళ్ళ బీజేపీ నేతలు కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగ్నివీర్‌గా భారత సైన్యంలో చేరిన మురళీ నాయక్ దేశం కోసం ప్రాణాలొడ్డి పోరాటం చేశారని కొనియాడారు. ఎల్ వోసీ వద్ద పాక్ కాల్పుల్లో గాయపడి వీర మరణం పొందాడని, ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కె ఎస్.రత్నం, అందే బాబయ్య పిలుపునిచ్చారు. దేశ భద్రత బిజెపి పార్టీతోనే సాధ్యమని అన్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొబ్బిలి కుమార్, ఆంజనేయులు గౌడ్, అల్లి శ్రీశైలం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ మురికినీటికి శాశ్వత పరిష్కారం చూపాలి

**నానక్ నగర్ లో మళ్ళీ మొదటికొచ్చిన డ్రైనేజీ సమస్య**

**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** డ్రైనేజీల ద్వారా నిండిపోయిన మురికి వ్యర్థనీటికి గతంలో రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో రైతులు పారుతున్న మురికి నీటికి అడ్డు కట్ట వేశారు. నానక్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో డ్రైనేజీలు సరిగా పనిచేయకపోవడంతో సమస్య మళ్ళీ మొదలవ్వగా రహదారిలో మురికి నీటి నిల్వలు నిలిచిపోయాయి. అయితే గతంలో అధికారులు ఇచ్చిన హామీ మేరకు మురికి నీటి కోసం ప్రత్యామ్నాయంగా డ్రైనేజీలు నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో డ్రైనేజీ నిర్మించకపోవడంతో గ్రామానికి చెందిన పలువురు ప్రజలు రైతులతో మాట్లాడారు. దీంతో రైతులు మూడు నెలల పాటు మురికి నీరు వెళ్లేలా అనుమతించామని మూడు నెలల గడువు దాటడంతో అధికారులు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో ప్రస్తుతం వరి చేలు కోతకు వచ్చాయని తద్వారా డ్రైనేజీ నీటికి అడ్డుకట్ట వేశామని రైతులు పేర్కొన్నారు. మరోవైపు నిలిచిన మురికి నీటితో బాటసారులకు, రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని డ్రైనేజీల విషయంలో అధికారులు పట్టించుకోని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామానికి చెందిన పలువురు అధికారులను కోరారు.



# రాజకీయాల కోసమే కులమతాలను పెంచి పోషిస్తున్నారు

**- బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య**

**- మత విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాదులారా ఖబర్దార్**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**చేవేళ్ల మే 10(ప్రజా జ్యోతి):** కులం సామాజికం, మతం వ్యక్తిగతం, మతసామరస్యం పౌరుల బాధ్యత అనే అంశంపై భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా బికేఎంయు జిల్లా అధ్యక్షులు జె. అంజయ్య ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సెమినార్ చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సెమినార్ లో ఆయన మాట్లాడుతూ... భారత దేశంలో అధికారిక లెక్కల ప్రకారం 3వేల కులాలు ఉన్నాయని, 25 వేల ఉప కులాలు ఉన్నాయని 8 మతాలు ఉన్నాయన్నారు. ఈ మొత్తంలో 59 శాతం హిందూ మతంను విశ్వసిస్తున్నారని తెలిపారు. కుల మతాలు రాజకీయ ప్రయోజనాలకు అధికార దాహం కోసం పుట్టినవే చెప్పారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా వచ్చిన బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యలు మాట్లాడుతూ... రాజకీయ ప్రయోజనాల కోసం కులమతాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని వారు చెప్పుకొచ్చారు. ఇలాంటి దగులుబాజీ రాజకీయాలు చెయ్యడం సరైనది కాదు అని మండిపడ్డారు. భారతదేశంలో పుట్టిన ప్రజలకు వృత్తులను బట్టి మనుధర్మ శాస్త్రం నాలుగు వర్ణాలుగా విభజించి బ్రాహ్మణులు, క్షత్రియులు, శూద్రులుగా విభజించరన్నారు. పాదాల నుంచి పుట్టారని తలా తోక లేని రాతలు రాసి భారత ప్రజలపై రుద్దారని ఎవరైనా తల్లి కడుపులోనుంచి పుడతారే తప్ప శరీర మూడు భాగాల నుంచి పుడతారు అనడం మూర?త్వమే అవుతుందని ఎద్దేవా చేశారు. మనుధర్మశాస్త్రం సైన్స్ కు పూర్తి వ్యతిరేకమని వారు స్పష్టం చేశారు. వర్ణాల నుంచి వృత్తులను బట్టి కులాలను అంటగట్టారని, వృత్తులన్నీ ఏట్ల్య పొయ్యాయని అన్నికులాలవారు అన్ని వృత్తులు చేస్తున్నారని చెప్పారు. అయిన కులాలు పోలేదని కులం ప్రజలను పట్టి పీడిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. అంచేత భారత సమాజం అభివృద్ధికి నోచుకోకపోతుందని, చదువు సామాజిక గౌరవం ఆర్థిక అభివృద్ధిని




ఇస్తుందని వెల్లడించారు. కుల మతాన్ని పోషిస్తూ...ప్రభుత్వాలు పాలన నడిపిస్తలేవని ఆరోపించారు. నేటికీ గ్రామాలలో గుల్లోకిరానియని పరిస్థితులున్నాయని 78 ఏండ్ల స్వతంత్ర దేశమని రాజ్యాంగం అమలై 75 ఏండ్ల అయిన కులవివక్ష అంటరానితనం రాజమేలుతున్న పరిస్థితులకు కారణం పాలక ప్రభుత్వాలు కావా? అని ప్రశ్నించారు. మతం, మత విశ్వాసం వ్యక్తిగతమని సాంప్రదాయాల ప్రకారం పాటించుకోవచ్చని భారత రాజ్యాంగమే చెబుతుందని, మతాల మధ్యలో చిచ్చు పెట్టి విద్వేషాల రెచ్చగొట్టే రాజకీయ నాయకులుపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇకనైనా ప్రజలు మతసామరస్యాన్ని పాటించి కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. కుల పరమైన మతపరమైన ఎలాంటి సంఘటనైన ప్రతిఘడించి ఎదుర్కొని ప్రజలకు అండగా పోరాడుతున్న పార్టీ సిపిఐ అని పొగిడారు. ఇకనైనా పాలక ప్రభుత్వాలు పేద ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ఆర్థిక అసమానతల తొలిగేలా పథకాలను పేదలకు అందించి కూడు, గూడు, విద్య, వైద్యంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని పాలక ప్రభుత్వాల డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.రామస్వామి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ప్రభు లింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల. సత్యనారాయణ మహిళా సమైక్య జిల్లా కార్యనిర్వాక అధ్యక్షురాలు వడ్ల. మంజుల ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. మక్బూల్ సిపిఐ మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, కే. శ్రీనివాస్, సుదీర్, నక్క. జంగయ్య, భాగాల. నరసింహా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్వరూప, యశోద, రాములు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సంఘీభావ ర్యాలీ

**అమరుడా నీకు వందనం భారత్ పాక్ యుద్ధంలో జవాన్ మురళి నాయక్ వీరమరణం**

**శేరిలింగంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి):** జమ్మూ కాశ్మీర్లో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన యువతేజం మురళి నాయక్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ శనివారం మియాపూర్ డివిజన్ లో ఆపరేషన్ సింధూర్ ర్యాలీకి సంఘీభావం తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ లో 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని రవి కుమార్ యాదవ్ ప్రశంసించారు.పాకిస్తాన్ మనదేశంలోని ఎయిర్ పోర్టులను టార్గెట్ చేసుకొని చేసిన దాడులను భారత సైన్యం గట్టిగా తిప్పికొట్టిందని తెలుపుతూ, ఆపరేషన్ సింధుకు సంఘీభావంగా మియాపూర్ బొల్లారం చౌరస్తా నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా భారత ఆర్మీకి బలం చేకూర్చే విధంగా కులాలకు, మతాలకు ,అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఏకమై తమ మద్దతు తెలపాలని తెలిపారు అంతేకాకుండా పోరాటంలో భారత ఆర్మీ గెలవాలని అన్ని డివిజన్లో పూజలు ,అర్చనలు, ప్రార్థనలు చేసి భారత ఆర్మీకి ఆ భగవంతుని అండదండలు పుష్కలంగా ఉండే విధంగా మనమంతా మద్దతు ప్రకటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.






## కుత్బుల్లాపూర్‌లో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు హాజరు

**కుత్బుల్లాపూర్ మే 10(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాతృ దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ ప్రెసిడెంట్ సామ్రాజ్యలక్ష్మి (రాధా) ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృ దినోత్సవ సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి అనంతరం దీప ప్రజ్వలనను వెలిగించి హన్మంతన్న మాట్లాడుతూ "కనులు తెరిచిన క్షణం నుంచి.. బంధం కోసం బాధ్యత కోసం.. కుటుంబం కోసం.. అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి, తన ఇంటిని నందనవనం చేసే అమ్మకు... పాదాభివందనం !! అని తెలిపారు . ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ పీడీల సమస్యలు పరిష్కరించండి

**చేవెళ్ల మే 10(ప్రజా జ్యోతి):** మోడల్ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ల సర్వీస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శనివారం సీఎం ప్రధాన ప్రజా వ్యవహారాల సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు కలిసి కమిటీ సభ్యులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ...గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు ఉద్యోగ భద్రత లేదని, సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. 254 జీవో ప్రకారం తమకు న్యాయం చేయాలని వేం నరేందర్ రెడ్డిని కోరారు. వారి సమస్యలు విన్నాక ఆయన సానుకూలంగా స్పందించారని . విషయం అధికారులకు తెలియజేస్తామని, మోడల్ స్కూల్ పిడిలకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

# జొమాటో డెలివరీ బాయ్ పై పంచకట్టు హొటల్ సిబ్బంది దాడి :

డెలివరీ పికప్ కంఫర్మ్ కోడ్ విషయంలో జొమాటో డెలివరీ బాయ్ పై దాడి చేసిన ఘటన బంజారాహిల్స్ లో జరిగింది. వివరాల్లోకి వెళితే జొమాటో లో డెలివరీ బాయ్ గా పని చేస్తున్న ప్రభాత్ కుమార్ 33 9వ తేదీ శుక్రవారం ఉదయం దాదాపు 10గంటల సమయంలో ఎప్పటిలాగే తనకు వచ్చిన ఆర్డర్ తీసుకోవడానికి బంజారాహిల్స్ లోని రోడ్ నెంబర్ 2 లో గల పంచకట్టు దోస.. రెస్టారెంట్ కు వెళ్ళాడు. అక్కడ డెలివరీ తీసుకునే విషయంలో ప్రభాత్ కుమార్ కు హొటల్ సిబ్బంది కి మధ్య కంఫర్మ్ కోడ్ విషయంలో తలెత్తిన వివాదంలో పంచకట్టు దోస రెస్టారెంట్ సిబ్బంది సుమారు 5 గురు ప్రభాత్ కుమార్ ముఖం పై పిడి గుద్దులు గుద్దుతూ విచక్షణంగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ప్రభాత్ కుమార్ గాయలపాలయ్యాడు. తనపై జరిగిన ఊహించని దాడి ఘటనపై బంజారాహిల్స్ పిఎస్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం

# మద్యం తాగిన మత్తులో 100 కు డైల్ చేసిన వ్యక్తి పై కేసు: ఎస్సై వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్ మే 10(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పెద్దముబారక్ పూర్ గ్రామానికి చెందిన నాయకిని సురేష్ 23 సం" ప్రతి రోజూ సాయంత్రం మద్యం తాగిన మత్తులో రోజుకో ఊరు ,రోజుకో పేరు చెప్పుకుంటూ చనిపోతున్నానని ఒకసారి, అర్జెంట్ ఉంది అని ఒకసారి, భార్య తప్పిపోయిందని ఒకసారి, నేను మందు తాగినాని, పెట్రోల్ పోసుకున్నాని ఒకసారి చెప్పుకుంటూ 6 నెలల్లో 77 సార్లు 100 కి కాల్ చేశాడని సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. అనవసరంగా తాగి డైల్ డయల్ 100 కి కాల్ చేస్తు విధులకు ఆటంకం కలిగించినందుకు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని పై కేసు నమోదు చేయ్యడం జరిగిందని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ....డయల్ 100 కాల్ అనేది ఎమర్జెన్సీ ఉన్నవారు

# శిల్పా వ్యాలీ, మాధవ హిల్స్ 2 కాలనీవాసులకు అండగా ఉంటా

**శేరిలింగంపల్లి,మే 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల మాధవ హిల్స్ 2,శిల్పా వ్యాలీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు నల్లగండ్ల లోని వెర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ కార్పొరేటర్ గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గారిని శాలువతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి నూతనంగా ప్రెసిడెంట్ లుగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్డు, ఐమాస్ లైట్స్ తదితర డిమాండ్ లను సానుకూలంగా స్పందిస్తూ సాయిశక్తుల కృషి చేస్తానని అన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగాల అధికారులను ఫోన్ లో ఆదేశించారు. అనంతరం మాధవ హిల్స్, శిల్పా వ్యాలీ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి



చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మాధవ హిల్స్-2 ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోపిచంద్, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, మెంబర్స్ సంతోష్,రామచంద్రారెడ్డి, వెంకట్, శిల్పావ్యాలీ జనరల్ సెక్రటరీ భవాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివాపోడిశెట్టి, జాయింట్ సెక్రటరీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నర్వ మే - 10 ప్రజా జ్యోతి:** మీసేవ సర్వీసెస్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మాడ్రన్ హైస్కూల్లో శనివారం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా మీసేవ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్,సహాయ ఎన్నికల అధికారిగా అబ్దుల్ మోహిద్,పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజ్ వ్యవహరించారు. మీసేవ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కోయిలకొండ వెంకట్రాంరెడ్డి( దామరగిద్ద ), ఉపాధ్యక్షులుగా మల్లన్ కోటి శంకర్ (నర్వ )కంఠోద్దీన్ (మద్దూర్)ప్రధాన కార్యదర్శిగా ఇమ్రాన్ ఖాన్ ( నారాయణపేట)సంయుక్త కార్యదర్శులుగా భోగం రవి ( ధన్వాడ),కరుణానిధి( నారాయణపేట),ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మహమూద్ అన్సారి ( నారాయణపేట),లీగల్ అడ్వైజర్ గా ఆర్ భీమరాజ్( మరికల్),ఉమెన్ వివలీఈ కోఆర్డినేటర్ శ్రీలత,వాణిశ్రీ,మీడియా ఇన్చార్జ్ ఎన్ ఎన్ నాయుడు( ధన్వాడ) తో పాటు మరో 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ త్వరలోనే మీసేవ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు తో పాటు మీ సేవలకు కమిషన్ కూడా పెంచడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కమిటీ ద్వారా



తమ దృష్టికి తీసుకురావాలన్నారు. త్వరలోనే ఇంతకుముందు ఉన్నటువంటి ఆర్ ఓ ఆర్, పహాని సర్వీసులు కూడా పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మీ సేవలకు మంచి రోజులు రానున్నాయన్నారు. దయచేసి ఎవరూ కూడా తప్పులు చేయకుండా ఎవరికి వారే జాగ్రత్త పడాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను,రాష్ట్ర కమిటీ సభ్యులను మీ సేవలో నిర్వాహకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల మీసేవ నిర్వాహకులు గోటూర్ నరేష్, అనిల్ కుమార్,ఖాసిం, సాయిలు, పాల్గొన్నారు.

# అఖిల భారత చిరంజీవి యువత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు జనసేన నాయకులు "జరుపుల రాజు నాయక్.."

**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమానులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అఖిల భారత చిరంజీవి యువత మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అభిమానిగా ఉండడం నా పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నాను నాకు ఊహ తెలిసినప్పటి నుంచి చిరంజీవి గారి స్ఫూర్తిని నాలో నింపుకొని ఆయన మీద అభిమానంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది ఇకమీదట కూడా చిరంజీవి గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నేను ముందుంటానని మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల నిర్వహిస్తున్న సందర్భంగా మెగా డాన్స్ %డ% మెగా పాటల పోటీలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా రాబోయే మెగాస్టార్ చిరంజీవి గారి సినిమా



విశ్వంభరా ప్రజాధరణ పొంది మంచి విజయం సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ పెద్దలు పూజలు గౌరవనీయులు స్వామినాయుడు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆల్ ఇండియా అధ్యక్షులు మహేష్ గారు స్వామి నాయుడు గారు తెలంగాణ అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ రామ్ చరణ్ యువశక్తి %చీ%. గంగాధర్ గారు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నిర్మాతలు, దర్శకులు,రచయితలు, గాయకులు,అభిమాని శంకర్ నాయక్,జడ్చర్ల కృష్ణ, మహబూబ్నగర్ పాండు, రాష్ట్రవ్యాప్తంగా షాద్ నగర్, ఉన్న మెగాస్టార్ చిరంజీవి గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.